పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

● ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

కర్నూలు సిటీ: పేదల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. మంగళవారం కర్నూలు మండల పరిధిలోని నిడ్జూరు గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి తరువాత చిన్నచిన్న వయసు వాళ్లు కూడా గుండె పోటుతో మరణించిన ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. ఇలా ఏ ఒక్కరూ ప్రాణాలు పోగొట్టుకోకూడదనే ఉద్దేశంతోనే ఆరోగ్య సిబ్బందిని ఇంటింటికి పంపి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్యం చేయించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. వీటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన–డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సంరక్షణ పథకం కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు ప్రసన్నకుమార్, ఎంపీడీఓ అజాంఖాన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మహబూబ్‌బాషా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు, సర్పంచ్ మాధవి, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్, సచివాలయ కన్వీనరు తిరుపతిరెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

కోడుమూరు రూరల్: జగనన్న సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ సూచించారు. మంగళవారం మండలంలోని గోరంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై డాక్టర్లతో చర్చించారు. వృద్ధులకు కళ్లద్దాలు అందజేసి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. అందులోభాగంగానే ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం డాక్టర్లు 500 మందికిపైగా ప్రజలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో సర్పంచు బాలక్రిష్ణ, ఎంపీటీసీ రవి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ ప్రభాకర్, స్థానిక నేతలు వేణుగోపాల్, గిడ్డయ్య, మనోహర్, వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



బూడిదపాడులో వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు

బూడిదపాడులో..

గూడూరు రూరల్: మండల పరిధిలోని బూడిదపాడులో మంగళవారం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షకు భారీగా ప్రజలు, రోగులు తరలివచ్చారు. వైద్య సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రభుత్వం తరపున ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు రోగులకు కంటి, రక్త, బీపీ, షుగర్, తదితర రకాల పరీక్షలను నిర్వహించి మందులను అందించారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవీలత, స్పెషలిస్టు వైద్యులు శ్వేతారెడ్డి, ఇర్ఫాన్, నాగప్రసాద్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఇనగండ్లలో..

సి.బెళగల్: మండలంలోని ఇనగండ్ల గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంప్‌ను వారు నిర్వహించారు. డాక్టర్లు శ్రావణి, స్పెషలిస్ట్ డాక్టర్ రంజిత్ నాయక్, గైనిక్ డాక్టర్ ప్రసన్నకుమారి, కంటి వ్యాధి నిపుణుడు సంపత్, వైద్య అధికారులు ఉమామహేశ్వరమ్మ, మంగమ్మ, ఆదినారాయణ హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. మరికొందరిని మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, సర్పంచ్ ఇమ్మానియేల్, ఎంపీటీసీ సభ్యురాలు తిమ్ములమ్మ, పంచాయతీ కార్యదర్శి జగదీష్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.



హెల్త్ క్యాంప్‌లో మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదల ఆరోగ్యమే ప్రభుత్వం ధ్యేయం

ఓర్వకల్: పేదల ఆరోగ్యమే ప్రభుత్వం ధ్యేయమని జేసీఎస్ మండల కన్వీనర్ లోటార్ బాషా అన్నారు. మంగళవారం మండలంలోని పూడిచెర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్లు ప్రజలకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూడిచెర్ల సర్పంచ్ పుల్ల లలితమ్మ, ఎంపీటీసీ కాశన్న గారి లక్ష్మీదేవి, కేతవరం సర్పంచ్ గోవర్ధన్, వైఎస్సార్‌సీపీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పుల్ల మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగ ప్రసాద్, తహసీల్దార్ శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● గడిగరేవులలో వైద్య శిబిరం



వృద్ధురాలికి కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్,అధికారులు

గడివేముల: మండల పరిధిలోని గడిగరేవుల గ్రామంలో మంగళవారం అధికారులు, డాక్టర్లు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. క్యాంపును సర్పంచ్ సందర్శించిన సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. 422 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని డాక్టర్ మొల్లా జబీన్ తెలిపారు. అదేవిధంగా 15 మందిని మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం వివిధ కార్పొరేట్ ఆసుపత్రులను రెఫర్ చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, ఉప సర్పంచ్ గోదా ప్రసాద్, తిరుపాడు సర్పంచ్ బాల లింగమ్మ, ఎంపీటీసీ జక్కుల సావిత్రి, పీహెచ్ఎస్ సర్వేశ్వరమ్మ, సూపర్‌వైజర్ మనోహర్, పార్మసిస్ట్ రాజ్‌కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాచమల్లు గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

● **పాణ్యం:** జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ ఏర్పాటుతో ప్రజారోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని డాక్టర్ సునీతా అన్నారు. మండలంలోని కొలురు–1 సచివాలయ పరిధిలో మంగళవారం మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్లు ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు గురుకుమార్, అభిషేక్, జగన్‌మోహన్‌రెడ్డి కావ్య, నాగమ్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.



ఈసీజీ రిపోర్ట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



గోరంట్లలో వృద్ధురాలికి అద్దాలు సరిచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



గోరంట్లలో పరీక్షలు చేయించుకునేందుకు బారులు తీరిన ప్రజలు



ఇనగండ్లలో మహిళను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రసన్నకుమారి



మహిళలకు మందులు అందజేస్తున్న డాక్టర్ సునీతా

కుప్తంగా

సీసీ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ



సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీపీ సునీత

గూడూరు రూరల్: చనుగొండ్లలోని బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎంపీపీ సునీత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచు వెంకటేశ్వరమ్మ, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ రంగయ్య, మాధవస్వామి పాల్గొన్నారు.

కేవీ సుబ్బారెడ్డి కళాశాలలో రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్

కల్లూరు: దూపాడు సమీపంలోని కేవీ సుబ్బారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కళాశాలల చైర్మన్ కేవీ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణాలు కాపాడినట్లు అవుతుందన్నారు. కళాశాల కరస్పాండెంట్ విజయలక్ష్మి, కార్పొరేటర్ పద్మలత రక్తదానం చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసి అభినందనలు తెలిపారు.

నేడు 'గడప గపడకు మన ప్రభుత్వం'

పాణ్యం: మండల పరిధిలోని తొగర్చేడు గ్రామంలో బుధవారం గడపగపడకు–మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ దస్తగిరి తెలిపారు. ఉదయం 8గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరవుతారని, గ్రామంలోని గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు తీసుకుంటారన్నారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటర్లు కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు.

నేడు సంగాలలో వైద్య శిబిరం

సి.బెళగల్: మండల పరిధిలోని సంగాల గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామస్తులు హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందాలని సూచించారు.

కేసీ కాల్వకు నీటి విడుదల

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్ నుంచి కేసీ కాల్వకు 331 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు మంగళవారం డ్యాం అధికారులు తెలిపారు. రిజర్వాయర్‌లో 0.719 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఇన్‌ఫ్లో నిలిచిపోయిందని వారు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడికి గాయాలు



చికిత్స పొందుతున్న బాలక్రిష్ణ

కోడుమూరు రూరల్: రోడ్డు దాటుతుండగా ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఓ బాలుడు గాయపడ్డాడు. వివరాలు.. మండలంలోని వైన్‌దొడ్డి గ్రామానికి చెందిన నరసింహులు తన పదేళ్ల కుమారుడు బాలక్రిష్ణకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో కోడుమూరు ఆస్పత్రికి తీసుకొచ్చాడు. చికిత్స అనంతరం భోజనం కోసమని రోడ్డు తండ్రితో పాటు రోడ్డు దాటుతున్న బాలుడిని కర్నూలు నుంచి కోడుమూరు వైపు వస్తున్న దిచక్రవాహనదారుడు వేగంగా ఢీకొట్టాడు. ప్రమాదంలో బాలుడి కాలుకు తీవ్రగాయం కావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో జార్ఖండ్ వాసి మృతి

కర్నూలు: సంతోష్‌నగర్ సర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సునిల్ పరాహియా (26) తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందాడు. జార్ఖండ్ రాష్ట్రం పలాయి జిల్లా తానాపనాహి మండలం పోచంపి గ్రామానికి చెందిన సునిల్ పరాహియా ఉపాధి నిమిత్తం మరికొంతమందితో కలిసి కర్నూలుకు వలస వచ్చి వెంకటరమణ కాలనీలో ఉంటున్నాడు. సోమవారం రాత్రి సంతోష్‌నగర్ సర్కిల్ వద్ద రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. ఆసుపత్రిలో చేర్పించగా కోలుకోలేక మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

● జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్



ఈసీజీ చేస్తున్న డాక్టర్లు

కల్లూరు: పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారిణి హేమలతపేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన వారు ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌లో అన్నిరకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతోపాటు మందులు అందజేస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్న, ఎంపీటీసీ సామన్న, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య, నాయకులు నారాయణ, ఎంపీడీఓ జివి రమణమూర్తి, ఈఓఆర్డీ రవికిషోర్, పీహెచ్‌సీ వైద్యులు మోతిలాల్ నాయక్, ఆనంద్‌రావు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఈ–హాస్పిటల్ అమలు మెరుగుపడాలి



మాట్లాడుతున్న డాక్టర్ వెంకటరంగారెడ్డి

కర్నూలు(హాస్పిటల్): స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ–హాస్పిటల్ అమలు మరింత మెరుగుపడాలని సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి సూచించారు. మంగళవారం ఆయన ఆసుపత్రిలోని ధన్వంతరి హాలులో హెచ్‌ఓడీలతో సమావేశమై ఈ–హాస్పిటల్ అమలు తీరుపై ఆరా తీశారు. జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, పల్మనరి మెడిసిన్ విభాగాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా పీజీలకు సెలవులు ఇవ్వకూడదని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి స్టైపెండ్ తీసుకుంటూ నెలల తరబడి ఎగ్జామ్స్ కోసం సెలవు తీసుకుంటామంటే కుదరదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బర్త్, డెత్ సర్టిఫికెట్లలో తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ రికార్డు సెక్షన్ ఆఫీసర్‌ను ఆదేశించారు. జనన, మరణ ధ్రువీకరణ సమయాల్లో తప్పులు లేకుండా నమోదు చేయాలని వైద్యులకు సూచించారు. రోగులకు ముందుగానే ఆధార్‌కార్డులో ఉన్న పేరు, అడ్రస్ ఆధారంగా ఓపీ, కేస్‌షీట్‌లలో వివరాలు నమోదు చేయాలన్నారు. సమావేశంలో కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ బి.వెంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డాక్టర్ శివ బాలనాగాంజన్, డాక్టర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

● ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



ప్రజలకు సంక్షేమపథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ఓర్వకల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిప్పాయపల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలు, మతాలు, కులాల, వర్గాలు, రాజకీయాలకతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదల ఆశయాల నెరవేస్తున్నామని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటన్నింటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ర్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో శివ నాగ ప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రంగస్వామి, హౌసింగ్ ఏఈ రామయ్య, పంచాయతీ రాజ్ ఏఈ రామ సుబ్బారెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ రంగనాథ్ గౌడ్, సచివాలయాల మండల కన్వీనర్ లోటర్ బాషా, సర్పంచ్ కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథ్ రెడ్డి, శకునాల, బీరం శివరాం పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత అందరిదీ

కర్నూలు(హాస్పిటల్): రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ట్రాఫిక్ డీఎస్పీ నాగభూషణం తెలిపారు. ప్రపంచ ట్రామా దినోత్సవాన్ని పురస్కరించుకుని జెమ్‌కేర్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం రాజవిహార్ సెంటర్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఏపీ ట్రాఫిక్ పోలీసులు అందిస్తున్న సేవలు, ట్రామా మేనేజ్‌మెంట్‌లో వారు చేస్తున్న కృషిని వైద్యులు వివరించారు. అనంతరం ట్రామా డే విశిష్టతను డీఎస్పీ వివరించారు.

దాతల సహకారం అభినందనీయం



మూలపెద్దమ్మ ప్రధాన గేట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

గడివేముల: మండల కేంద్రంలో గడివేములలో వెలసిన మూలపెద్దమ్మ ఆలయాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణానికి చెందిన పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు ఏన్‌పి శ్రీనివాసులు, భార్య లీలావతి కుటుంబ సభ్యులు రూ.2,50,16 లక్షలతో మూల పెద్దమ్మ ఆలయానికి ప్రహరీ, ప్రధాన గేట్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం ప్రధాన గేట్‌ను దాతలతో కలిసి ఆయన ప్రారంభించారు. అదేవిధంగా దాతలను జెడ్పీటీసీ, చైర్మన్ తలారీ చిన్నన్న, ఈఓ మోహన్ సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలచెన్ని, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, చెన్నకేశవస్వామి పూజారి కేశవయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు శేషాద్రిగౌడ్,దాసరి రాముడు, శివ, పోలూరు మాచెర్లు, ధర్మకర్తలు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప ఆలయానికి విరాళాలు

కర్నూలు(అర్బన్): జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో పెద్దపాడు సమీపంలోని మోడల్ స్కూల్ వద్ద దాతల ఆర్థిక సహకారంతో బీరప్ప స్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి ఎంకే రంగస్వామి తెలిపారు. మంగళవారం మాసామసీద్ గ్రామానికి చెందిన కురువ రామకృష్ణ రూ.25 వేలు, కురువ నాగశేషులు రూ.25 వేలను విరాళంగా అందజేశారన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు కల్యాణ మండపం , విద్యార్థులకు హాస్టల్ వసతి కోసం గదుల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ నిర్మాణాలకు జిల్లాలోని కురువ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నగదు రూపంలో కాని సిమెంట్, ఇసుక, స్టీల్ తదితర మెటీరియల్‌ను కూడా అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బీసీ తిరుపాల్, బాబు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రులు



కోడుమూరులో వల్లెలాంబదేవికి పల్లకీసేవలో పాల్గొన్న ప్రజలు



పాణ్యంలో రాజరాజేశ్వరిదేవిగా..

గూడూరు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నియోజకవర్గ వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. 3వ రోజు అమ్మవారి ఆలయాల్లో అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. గూడూరు పట్టణంలో అమ్మవారు గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

నాగలాపురంలో అన్నపూర్ణదేవిగా..

గూడూరు రూరల్: కె.నాగలాపురం సుంకులాపరమేశ్వరీదేవి మంగళవారం అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవీశరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఉదయం కుంకుమార్చనలు, అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

కోడుమూరులో..

కోడుమూరు రూరల్: దసరా శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ, చౌడేశ్వరీ దేవి, కాళికామాతా, రాములమ్మ, తులజా భవాని, అంబా భవాని అమ్మవార్లు గాయత్రి దేవిగా దర్శనమివ్వగా, వల్లెలాంబదేవి అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. వల్లెలాంబదేవి ఆలయం వద్ద నిర్వహించిన పల్లకీ సేవలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి దేవిగా అమ్మవారు

పాణ్యం: దేవీశరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆయా ఆలయాల్లో మంగళవారం అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాజరాజేశ్వరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రైల్వే గేటు వద్ద వెలసిన అమ్మవారు కన్యాకపరమేశ్వరి రూపంలో భక్తులకు దర్శమిచ్చారు.



గూడూరులో గాయత్రీదేవి అమ్మ వారి అలంకరణలో ..




అన్నపూర్ణదేవి అలంకరణలో సుంకులాపరమేశ్వరీదేవి



కోడుమూరులో అన్నపూర్ణదేవి అలంకరణలో వల్లెలాంబదేవి

సాహితీ వేత్త చక్కిలం విజయలక్ష్మి మృతి తీరని లోటు



చక్కిలం విజయ లక్ష్మి (ఫైల్)

కర్నూలు కల్చరల్: సాహితీ వేత్త చక్కిలం విజయలక్ష్మి మృతి సాహితీ రంగానికి తీరని లోటని పలువురు సాహితీ వేత్తలు అన్నారు. వయోభారం, అనారోగ్య సమస్యలతో సోమవారం రాత్రి వీఆర్ కాలనీలోని స్వగృహంలో ఆమె తుది శ్వాస విడిచారు. పలువురు కవులు, రచయితలు, సాహితీ అభిమానులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, జిల్లా గౌరవాధ్యక్షులు బసవరాజు, జిల్లా కార్యదర్శి అయ్యన్న, సాహితీ వేత్తలు జంధ్యాల రఘుబాబు, ఎస్.డి.వి. అజీజ్, గొరెడ్డి హరిశ్చంద్రారెడ్డి, నరసం సభ్యులు ఆమె మృతికి సంతాపం ప్రకటించారు. ఆమె రచించిన కర్నూలు జిల్లా చరిత్ర అనేక పత్రికల్లో ప్రచురితమైందని, 14 నవలలతో పాటు అనేక ఆధ్యాత్మిక రచనలు చేశారని గుర్తు చేసుకున్నారు.

అనధికార నిర్మాణాలపై కొరడా



నిర్మాణాలను తొలగిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

కర్నూలు (టౌన్): స్థానిక కొండారెడ్డి బురుజు సమీపంలోని స్వర్ణకారుల కాంప్లెక్స్ 2వ అంతస్తులో అనధికారికంగా చేపడుతున్న నిర్మాణాలను మంగళవారం నగరపాలక అధికారులు తొలగించారు. అనుమతులు లేకుండా భారీ స్థాయిలో చేపడుతున్న షాపుల నిర్మాణాలకు టౌన్‌ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసినా స్వర్ణకారుల కాంప్లెక్స్ అసోసియేషన్ నాయకులు ఏమాత్రం స్పందించకపోవడంతో నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ భవనాన్ని పరిశీలించి సిబ్బందిచేత నిర్మాణాలను తొలగించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ మోహన్‌కుమార్, సహాయ సిటీ ప్లానర్ రంగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.